క్లుప్తంగా

ప్రొసీడింగ్స్ అందజేత


ప్రొసీడింగ్స్ అందిస్తున్న ఎంపీ బండి సంజయ్

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంపీ నిధుల నుంచి అంబులెన్స్ కోసం నిధులు మంజూరు చేసిన ఎంపీ బండి సంజయ్‌కుమార్ శుక్రవారం వైద్యురాలు గ్రీష్మనియాకు ప్రొసీడింగ్ పత్రం అందజేశారు. ఈసందర్భంగా బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు జిన్నారం విద్యాసాగర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఎంపీ సంజయ్‌కుమార్‌ను కలిసి అంబులెన్స్ కేటాయించినందుకు ప్రత్యేకంగా శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచంపల్లి నరేశ్, కళ్లెం శివ, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేయాలి


మాట్లాడుతున్న అర్జున్, రాకేశ్, కమలాకర్

హుజూరాబాద్: ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పంపిణీ చేయాలని తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్‌వీ అర్జున్ కోరారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు గడుస్తున్నా సీఎంఆర్‌ఎఫ్ విధి విధానాలు తెలియకపోవడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం బాధితులు ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎందరో పేద, మధ్యతరగతికి చెందిన ప్రజలకు తక్షణ వైద్యం కింద నిధులు మంజూరు చేయగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం మెరుగైన వైద్యం అందిందన్నారు. లక్షలాదిమంది ప్రాణాలు నిలిచాయని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులపై వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలన్నారు. సమావేశంలో నాయకులు భూపతి రాకేశ్, టీ.కమలాకర్, ఎం.సాయి, విశాల్ తదితరులున్నారు.

దుర్గామాత ఆలయానికి వంటపాత్రల బహూకరణ


పాత్రలందిస్తున్న వెంకటరెడ్డి, మనోజ్, ఇతరులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలోని దుర్గాదేవి ఆలయానికి శుక్రవారం పీవీ సేవా సమితి అలయన్స్ క్లబ్ సభ్యులు రూ.10 వేలు విలువ చేసే వంటపాత్రలను ఆలయ పూజారి కిషోర్‌కు అందజేశారు. కార్యక్రమంలో పీవీ సేవా సమితి అలయన్స్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, బి. మనోజ్, రామలింగారెడ్డి, విద్యాసాగర్, మాధవరావు, కన్నయ్య, సంపత్‌రావు, శివప్రసాదరావు, శంకర్, చొక్కారెడ్డి, రాకేశ్, కుమార్, నగేశ్ ఉన్నారు.

ఆత్మవిశ్వాసంతోనే విజయం


మాట్లాడుతున్న రామస్వామి

చొప్పదండి: విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమవుతున్న తరుణంలో ఆత్మవిశ్వాసంతో ఉండాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు బొట్ల రామస్వామి అన్నారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో టెన్త్, ఇంటర్ విద్యార్థులతో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భయం వీడితేనే విజయం బానిస అవుతుందని, భయానికి గురికాకుండా పుస్తక పఠనం చేయాలని సూచించారు. ఏకాగ్రతతో చదివితే జ్ఞాపకశక్తి పెరుగుతుందని, ప్రతి విద్యార్థి 10 జీపీఏ సాధించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గురుకుల టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నియామకం


నియామక పత్రమిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామానికి చెందిన ముచ్చె సుధీర్‌ను రామడుగు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామకం చేస్తూ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడాల రాహుల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నియామక ఉత్తర్వులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం సుధీర్‌కు అందజేశారు.

వనదేవతలకు జనహారతి


రామడుగు: గుండి సమ్మక్క, సారలమ్మ జాతరలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బంగారం మొక్కు

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లోని ఆయా గ్రామాల్లో సమ్మక్క సారలక్క జాతరకు భక్తులు పోటెత్తారు. గురువారం సమ్మక్క గద్దెపై కొలువు దీరడంతో జాతర ప్రారంభమైంది. శుక్రవారం భక్తులు బంగారంతో అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అక్కడకక్కడ జాతరలో దొంగలు చేతివాటం ప్రదర్శించారు. భక్తుల బ్యాగులతోపాటు పలువురి సెల్‌ఫోన్లు చోరీ చేశారు. శివసత్తుల పూనకాలు, భక్తుల కోలాహలంతో జాతర ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఇల్లందకుంట మండలం మల్యాలలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సతీమణి శాలిని రెడ్డి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గన్నేరువరం మండలంలో తహసీల్దార్ భిక్షపతి, ఎంపీడీవో శంకర్, ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, సహకార సంఘం డైరెక్టర్లు, తదితరులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. జాతర కమిటీ సభ్యులు ప్రముఖులను శాలువా సన్మానించారు. ఎస్సై చందా నరసింహారావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రామడుగు మండలం గోపాల్‌రావుపేట, గుండి గ్రామాలలోని జాతరలో పాల్గొన్ని బంగారం మొక్కులు చెల్లించుకున్నారు. గద్దెల వద్ద అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. అనంతరం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, తదితరులు వనదేవతలను దర్శించుకున్నారు. గంగాధర మండలం బూర్గుపల్లిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బంగారం మొక్కులు చెల్లించారు. భక్తులు ఒడిబియ్యం, పసుపు, కుంకుమ, ఎత్తు బంగారం, కానుకలు సమర్పించారు. హుజూరాబాద్ రంగనాయకుల గుట్ట వద్ద ఏసీపీ శ్రీనివాస్‌జీ, సీఐ బొల్లం రమేశ్ ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దంపతులతో పాటు మాజీ ఎంపీ వినోద్‌కుమార్ వనదేవతలను దర్శించుకున్నారు.మినీ మేడారంగా పిలిచే వీణవంక సమ్మక్క,.సారలమ్మ అమ్మవార్లను ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఎత్తు బంగారం సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మల ఆశీస్సులతో ప్రజలకు సేవ చేస్తానన్నారు. వన దేవతలను ట్యూరిటో యుప్ టీవీ సీఈవో పాడి ఉదయానందన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఎత్తు బంగారం మొక్కులు చెల్లించారు. జాతర ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. జాతరలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


మానకొండూర్: దేవంపల్లిలో పుట్టవద్ద మొక్కులు


గన్నేరువరం జాతరలో ఎంపీడీవో శంకర్


శంకరపట్నం: కేశవపట్నం జాతరలో కిక్కిరిసిన భక్తులు


హుజూరాబాద్: మొక్కులు చెల్లిస్తున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దంపతులు, వినోద్‌కుమార్


రామడుగు: మొక్కులు చెల్లిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం


మానకొండూర్: కొండపల్కలలో భక్తుల మొక్కులు


గన్నేరువరం: మైలారం జాతరలో ఎంపీపీ మల్లారెడ్డి దంపతులు


చొప్పదండి: ఆర్నకొండలో భక్తుల పూజలు


మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే శంకర్ మొక్కులు


సైదాపూర్: దర్శనం కోసం బారులు తీరిన భక్తులు


ఇల్లందకుంట: మల్యాలలో మొక్కులు చెల్లిస్తున్నభక్తులు


హుజూరాబాద్: మొక్కులు చెల్లించేందుకు భక్తుల బారులు


వీణవంక: మొక్కులు చెల్లిస్తున్న ఉదయానందన్‌రెడ్డి


జమ్మికుంట: మొక్కులు చెల్లిస్తున్న వొడితెల ప్రణవ్, నాయకులు

రైతులు అప్రమత్తంగా ఉండాలి

- పంటలపై దృష్టిసారించండి
- వరికి తెగుళ్లు సోకే అవకాశం
- యూరియా అధికంగా వాడొద్దు
- గుర్తింపు పొందిన షాపుల్లోనే ఎరువులు, మందులు కొనాలి
- రైతు వేదికల్లో అవగాహన సదస్సులు


మానకొండూర్ రైతు వేదికలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

మానకొండూర్: వరి పంటకు ఎరువులు వాడామని, పంట పచ్చగానే ఉందని రైతులు అజాగ్రత్తగా ఉండొద్దని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. రాబోయే రోజుల్లో వరిపై పురుగులు, తెగుళ్లు సోకే అవకాశం మెండుగా ఉందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. మండలంలోని దేవంపల్లి, మానకొండూర్, గట్టుదుద్దెనపల్లి పలు క్లస్టర్ రైతు వేదికల్లో వ్యవసాయాధికారులు రైతు అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు పంటలపై అవగాహన కల్పిస్తున్నారు.

అధిక పెట్టుబడి

మండలంలో 90 శాతం వరిసాగు అయినట్లు అధికారులు తెలిపారు. వరిసాగు చేసిన మొదట్లోనే తెగులు సోకి పంట ఎదుగుదల లోపించిందని, రైతులు సూచించిన మందులు పిచికారీ చేసేందుకు తీవ్రంగా కృషి చేశారని అధికారులు గుర్తు చేశారు. ప్రస్తుతం అగ్గి తెగులు, కాండం కుళ్లు పురుగు ఉందని రైతులు అలర్ట్‌గా ఉండాలని చెబుతున్నారు. అగ్గి తెగులు కోసం ట్రైసైక్లోజల్, కాండం కుళ్లుకు ఎగ్జాకొనజోల్, కాండం తొలుచు పురుగు కోసం కార్బోహైడ్రోక్లోరైడ్‌ను వాడాలని అధికారులు రైతులకు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మానిపండు, దోమ, ఆకుమచ్చ తెగుళ్లు సోకే అవకాశం ఉందని నిత్యం రైతులు పంటను పరిశీలించాలని, యూరియా మితిమీరి వాడొద్దని సూచించారు.

నకిలీల బెడద

వరి పంటకు తెగులు సోకితే ఆ మందులు ఈ మందులు వాడితే సరిపోతుందని చెబితే వినొద్దని, సర్టిఫై చేసిన మందులనే వాడాలని గ్రామాల్లో తిరుగుతూ అమ్మే ఎరువులు మంచివో కావో గుర్తించాలని వ్యవసాయాధికారులు రైతులకు సూచించారు. ఇటీవల మద్దికుంట గ్రామంలో ఇద్దరు మహిళలు ఆర్గానిక్ ఎరువులు అంటూ కొంతమందికి నకిలీ ఎరువులను అంటగట్టి సొమ్ము చేసుకొని ఉడాయించిన ఘటన చోటు చేసుకుందని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

సూచనలు పాటించాలి



రైతులు ఇష్టం ఉన్న మందులు పంటకు వాడొద్దు, వ్యవసాయాధికారులకు సూచన మేరకే మందులు వాడాలి. వరి పంట బాగానే ఉందని అజాగ్రత్తగా ఉంటే ప్రమాదం, ఎప్పుడూ పంటను గమనిస్తుండాలి. తెగులు సోకితే వెంటనే ఏఈవోలను సంప్రదించాలి.

– శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయాధికారి

వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం


స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు


స్వామివారికి పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో షోడశ బ్రహ్మోత్సవంలో భాగంగా శుక్రవారం స్వామివారి తిరు కల్యాణ మహోత్సవం వేద పండితులు హరికృష్ణామాచార్యులు, వేణుగోపాల చార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, సేవాకాలం, నిత్యహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు,రాధిక దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముక్క జితేంద్రగుప్తా, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు


పూజలు నిర్వహిస్తున్న వొడితెల కుటుంబ సభ్యులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామం శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా వొడితెల కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

మత్స్యగిరీంద్రస్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామిని మాజీ ఎంపీ వినోద్‌కుమార్ శుక్రవారం దర్శించుకిని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మైపాల్, మాజీ సర్పంచ్‌కిషన్‌రావు, తదితరులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జమ్మికుంట: ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం పట్టుకున్నామని టౌన్ సీఐ వరగంటి రవి తెలిపారు. మండలంలోని విలాసాగర్ గ్రామం మానేరు పరివాహక ప్రాంతం నుంచి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ట్రాక్టర్‌తో ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా పట్టణంలోని కేవీకే సమీపంలో పట్టుకొని, కేసు నమోదు చేశామని వివరించారు.

లాస్యనందిత మృతి బాధాకరం

మానకొండూర్: కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్నవయస్సులోనే లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం కలిచి వేసిందని, ఘటన బాధాకరమని అన్నారు.

బైక్ అదుపుతప్పి యువకుడి మృతి


అజయ్(ఫైల్)

జమ్మికుంట: బైక్ అదుపు తప్పి చెట్టును ఢీకొనడంతో యువకుడు మృతి చెందాడు. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాలు.. హుజూరాబాద్ మున్సిపల్ పరిధి బోర్నపల్లికి చెందిన గంట అజయ్(22) మాచనపల్లిలోని బంధువుల ఇంటికి వెళ్లి జమ్మికుంటకు వస్తుండగా మాచనపల్లి శివారులోని మూల మలుపు వద్ద బైక్ అదుపు తప్పి తాటి చెట్టును ఢీకొట్టగా తలకు తీవ్రగాయాలుకావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని టౌన్ సీఐ వరగంటి రవి తెలిపారు.

ప్రమాద బాధితులకు అన్నదానం

కరీంనగర్‌టౌన్: విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఆదర్శనగర్ అగ్ని ప్రమాద బాధితులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వూట్కూరి రాధాకృష్ణరెడ్డి, పల్లి శైలజ -రవిచందర్, రాజేశ్‌శర్మ, హన్సిక, ఆదిమూల విద్యాసాగర్, జగదీశ్, మనోజ్ లోహోటి, గుంజెటి రాజేందర్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

రేకులు వితరణ

కరీంనగర్ కార్పొరేషన్: ఆదర్శనగర్‌లో అగ్ని ప్రమాదానికి గురై నిరాశ్రయులైన బాధితులకు కాంగ్రెస్ పార్టీ చేయూతనందించింది. గుడిసెలు కాలిపోయి నిలువ నీడ లేకుండా ఉన్న బాధితులకు పైకప్పు కోసం స్టీల్ రేకులను శుక్రవారం నగరపాలక సంస్థ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అందజేశారు. మాజీ కార్పొరేటర్ నడిపెల్లి అశోక్‌రావు సుమారు రూ.లక్ష విలువైన ఈ స్టీల్ రేకులను సమకూర్చారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు సామగ్రిని అందజేస్తున్నట్లు వారు తెలిపారు. పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్, కార్పొరేటర్ సరిళ్ల ప్రసాద్, కొమురయ్య, గోరిశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

తిమ్మాపూర్: మండలంలోని అల్గునూరు ట్రాన్స్ కో పరిధిలోని మన్నెంపల్లి, తిమ్మాపూర్, పోరండ్ల, మల్లాపూర్ సబ్ స్టేషన్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకటరమణ తెలిపారు. మన్నెంపల్లి, మల్లాపూర్, పోరండ్ల, తిమ్మాపూర్, మహాత్మా నగర్, అలుగునూర్ గ్రామాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. 33 కెవి మెయింటినెన్స్ లో భాగంగా తో పాటు పవర్ ట్రాన్స్ ఫార్మర్ టెక్నికల్ ప్రాబ్లం కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఏఈ వెంకటరమణ కోరారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

కొత్తపల్లి: ఎలగందుల గ్రామ పంచాయతీలో ఫాగింగ్ మిషన్ కొనుగోలు చేయకున్నా రూ.79,385 తప్పుడు బిల్లులతో గ్రామ పంచాయతీ నిధులు కాజేరని జిల్లా కలెక్టర్‌కు ఆ గ్రామ ఎంపీటీసీ రమేశ్‌గౌడ్ ఫిర్యాదు మేరకు శుక్రవారం ఎంపీవో శ్రీనివాస్ విచారణ చేపట్టారు. అప్పటి పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కారోబార్ అజయ్‌కుమార్‌ను విచారించిన ఎంపీవో.. పూర్తి నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు.

పుస్తక పఠనంతో వ్యక్తిత్వ వికాసం

కరీంనగర్‌కల్చరల్: సాంకేతికత ఎంతగా అభివృద్ధి జరిగినా.. పుస్తకాల్ని చదవడం ద్వారానే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని కవి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత వారాల ఆనంద్ అన్నారు. శనివారం భీమదేవరపల్లి మండలం ముల్కనూరు ప్రజా గ్రంథాలయానికి 250 పుస్తకాలను విరాళంగా అందజేశారు. సాటి మనిషిని ప్రేమించే గుణం, సమాజాన్ని అర్థం చేసుకునే శక్తి కేవలం ఉత్తమ పుస్తకాలు చదివితే లభిస్తుందన్నారు. పోటీ పరీక్షల అధ్యయనంతోపాటు సాహిత్య పరిచయం యువతకు విజయం సాధించడానికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. సంస్థ బాధ్యుడు లెక్చరర్ డాక్టర్ తిరుపతి, డాక్టర్ వీరేశం, సుగందర్‌రావు, ఇందిరారాణి, వెంకటరమణ ఉన్నారు.

ప్రసాద్‌కు డాక్టరేట్

కరీంనగర్ సిటీ: శాతవాహన విశ్వవిద్యాలయ గణిత విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ కంచనపల్లి ప్రసాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఆచార్య వి.నాగరాజు ఆధ్వర్యంలో పరిశోధన పూర్తి చేశారు. కామన్ ఫిక్స్‌డ్ పాయింట్ థియోరెమ్స్ ఫర్ వేరియస్ కాంట్రాక్షన్స్ ఇన్ ఎస్ మెట్రిక్ అండ్ మల్టిప్లికేటివ్ ఎస్ మెట్రిక్ స్పేసెస్ అనే అంశంపై పరిశోధనకు ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల విభాగ కంట్రోలర్ ఆచార్య సిపి వర్ధని డాక్టరేట్ ప్రకటించారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం సముద్రాలకు చెందిన ప్రసాద్ స్టేషన్ ఘనపూర్‌లో డిగ్రీ, ఐఐటీ మద్రాస్ నుంచి ఎంఎస్సీ పూర్తి చేశారు. శాతవాహన యూనివర్సిటీ గణిత విభాగ అధిపతిగా ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్‌గా విధులు నిర్వహించారు. ఆన్‌లైన్ ద్వారా జేఎల్ డీఎల్ టీఎస్ సెట్, సీఎస్ఐఆర్‌కు శిక్షణ ఇచ్చి అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దారు. శాతవాహన, ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధకులు, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.